# అంతరాలు

కె.వి.యస్.యన్.మూర్తి

"పంతులుగోరూ! పంతులుగోరూ!

చేసో_స్న జపం అపి అటువయిపు చూశారు నిడదవోలు పంతులు. వెంటనే "శివశివా!" అంటూ కళ్ళు మూసుకుని "ఏమేవ్! ఏమేవ్!" అంటూ గట్టిగా పిలిచాడు.

చంపేసో_న్నారు బ్రాహ్మడు!" అంటూ సణుక్కుని "వచ్చే!" అంటూ బయటకు వచ్చింది పంతులుగారి సతీమణి అంతమ్మగారు

"ఒహ వేళా లేదు పాళాలేదు. సంధ్యవారుసో_న్నానా. అవతల ఆ చండాలప్పీనుగ దాపురించాడు. ముందు వాడిని తన్ని తగిలేయ్!" అన్నాడు నిడదవోలు పంతులు.

అతని అసలుపేరు ఎవరికీ తెలియదు శాన్నాళ్ళక్రితం ఆయన నిడదవోలు నుంచి ఈ వూరొచ్చి స్థిరపడిపోయాడు. పెద్దనాయుడి అండదండలతో మంచి పేరు సంపాదించుకున్నాడు "వేదం మాట అలా వుంచు, స్మార్త_మయినా పూర్తి_గా చెప్పుకోనివాడికి యింతదశా?' అనుకుని ఆశ్చర్యపోతోంటారు అగ్రహార బ్రాహ్మలు ఆ మాట నిజమే కానీ గళం బావుండటం వలన వచ్చిన రెండు ముక్కల్ని గంభీరంగా చెప్పి, నాయుళ్ళ అనుగ్రహానికి పాత్రుడయ్యాడు నిడదవోలు పంతులు

'ఎలానండి? నేను మడిబట్టలో వున్నాను నే నెలా వాడితో మాట్లాడేదీ?" అంది అంతమ్మగారు

ఓసి వెధవా! ముందా పీనుగును పంపించిచావు, తర్వాత స్నానంచేసి పిండాకూడు సిద్ధం చేద్దువుగాని" విరుచుకుపడిపోయాడు నిడదవోలు పంతులు

విసుక్కుంటూనే గుమ్మం దగ్గరకు వెళ్ళింది

గుమ్మం బయట అమాయకంగా నిలబడివున్నాడు వాడపల్లి లోపల జరుగుతోన్నది చూచాయిగా అర్థమయిందతనికి అయినా బండబారిపోయిన అతడి మనసు వీటికి అతీతమయిపోయింది

'ఒరేయ్! అలా గుమ్మం ముందర నిట్రాటలా నిలబడేబదులు, అలా పక్కకు పోయి అఘోరించరాదూ!" అంది తలనుమాత్రం బయటకుపెట్టి దీర్ఘాలుతీసో_ అంతమ్మగారు

వాడపల్లి తలపాగా విప్పి, తుండును చంకక్రింద వుంచుకున్నాడు 'సిత్తం, పక్కన నిలబడితే ఈ యచవ వచ్చాడని తవరికి తెల్దు కదండి అందుకే ఈడ నిలబడ్డా" అన్నాడు వాడపల్లి అమాయ కంగా

ఒరేయ్! అవతల పంతులుగారు జపం చేసుకుంటోన్నారు గదరా యిలా నువ్వు ఆయన ఎదటపడితే మైలపడిపోరూ?"

వాడపల్లికి ఏం అర్థంకాలేదు. తనను చూస్తే_ పంతులుగారు మైలెందుకుపడతారన్నది వాడి బుర్రను దొలిచేసో_న్న సమాధానం దొరకని ప్రశ్న అయినా తప్పు చేసో_న్నట్లు మొహంపెట్టి, బుర్రను గోక్కున్నాడు ఉలుకూ పలుకూ లేకుండా అలానే నిలబడిపోయాడు

"సూర్వళ్ళ! మామన్నళ్ళ!..... ."

"ఒసేవ్ వాడితో ఏమిటే గుసగుసలు" మళ్ళీ పంతులుగారి సంధ్యకు అవాంతరం.

"అబ్బబ్బ బ్రాహ్మడు" అని లోలోపలే గొణుక్కుని "ఒరేయ్ ఎందుకురా యింత పెందలకడే యిలా దాపురించావు?" అంది అంతమ్మగారు.

"అయ్యగారు పంతుల్ని అరిజంటుగా తోలుకురమ్మన్నారండి" అంటోన్నాడు వాడపల్లి.

అంతే నిడదవోలుపంతులుగారు వుద్ధరణిని పళ్ళెరంలో పడేసి విసురుగా లేచారు విసవిసా గుమ్మం బయటకు నడిచివచ్చారు "ఏమిట్రా భడవకానా? ఏమిటి నువ్వనేది? నన్ను తోలుకువెళతావా? నేనేమయినా చతుష్పాదినా? అందులోనూ పంతులని ఏకవచన సంబోదనొకటా?" వూగిపోయారు పంతులుగారు

"నిందు మనంబు నవ్యనవనీత సమానము! పల్కు దారుణా ఖండల శస్త్ర_తుల్యము!" అన్న ఆర్యోక్తి_ తెలియకపోయినా పంతులుగారి కోపం తాలూకు మంటని తెలియటంవలన వాడపల్లి నమరూబిదురూ లేకుండా నిలబడిపోయాడు.

అదే పెద్దినాయుడు విషయానికొస్తే_ వాడి వీపు ఈపాటికి దప్పుయిపోయివుండేది. పాపం వాడపల్లిదో వింత ప్రవర్త_న, తన యజమాని పేరు పక్కన మరో బహువచనం వుండటాన్ని అతడు సహించడు దానివలన లోగడ చాలా యిబ్బందులు వచ్చాయిగానీ తన ప్రవర్త_న మూర్చుకోడు. విషయం తెలిసిన పెద్దినాయుడు వాడిని పైపైన మందలించినా లోలోపల గర్వపడిపోయి మీసం మెలేసో_వుంటాడు

"ఏంటిబాబూ మతిలేని ఎదవని మన్నించెయ్యండి" అన్నాడు వాడపల్లి

పంతులుగారి కోపం పల్చబడిపోయింది. "సర్లే ఏంటి విషయం?" అన్నాడు.

"తవర్ని అరిజంటుగా తోలుకరమ్మన్నారు."

"ఒరి వెధవా! మళ్ళీ అదేమాట. నీ ముదనష్టపు నోరు పడిపోను. అంటకూడదుగానీ అదే మరొకళ్ళయితె ఈపాటికి నాలుక ఛీరేద్దును వెదవా బ్రతికిపోయావు" అన్నాడు పంతులుగారు ఆయన మొహం కోపంతో కందగడ్డయిపోయింది.

వాడపల్లికి ఈసారి కొంచెం భయంవేసింది. పంతుళ్ళు సొంతంగా మోతుబర్లు కాకపోయినా నాయుళ్ళ అండవుంది అందులోనూ నిడదవోలు పంతులంటే పెద్దినాయుడికి ప్రాణం 'సమించండి బాబూ! ఎదవకి ఎవరితో ఎలా మాట్లాడాలో తెల్దు" వాడపల్లి ముకుళిత హస్తు_డయ్యాడు.

'సరే యింతకీ ఎందుకు రమ్మన్నారు?" అన్నాడు



పంతులు.

"తెల్దుబాబూ! ఆ రెందు కనదిగితే పెనంమీద అవగింజయిపోయాదండి మా నాయుదు" అన్నాదు వాడపల్లి.

పంతులుగారు జావగారిపోయారు "సరిగా చెప్పిచావరా ముదనష్టపు ఎదవా. సరిగా చెప్పిచావు. అయ్యగారు కోపంమీద వున్నారా? అన్నాదు.

"కోపం అంటే అంతా యింతా కాదండి ఇందా కల్ని ఎవరో తోటకూర అదగటానికి వత్తే కొట్టినంతపనిచేశారండి" అన్నాదు వాడపల్లి. వాడికి అయ్యగారి కోపం స్థాయిని తెలుసుకోవటానికి అదో కొలబద్ద. దొడ్లో పెరిగిపోయిన, తోటకూర, గోంగూరలను నాయుడే కోయించి అందరికీ పంపుతో వుంటాడు. అలాంటిది అడిగినోడిని తన్నినంతపని చేశాడంటే నాయుదు చాల కోపంమీద ఉన్నట్టు లెక్క ఆ రోజంతా వాడపల్లి ఎంతో జాగ్రత్తగా మసులుకుంటాడు

అసలు ఆ వూళ్ళో నాయుదు గురించి వాడపల్లికి తెలుసున్నంతగా ఎవరికీ తెలియదు

సరిగ్గా ఏదు సంవత్సరాల క్రితం భార్యను తీసుకుని ఆ వూరు వచ్చాడు భార్యా భర్త యిద్దరూ పనిచెయ్యటం వలన తిండికి లోటులేకపోయింది. కానీ వుందటానికి యిల్లు సమస్యవచ్చింది పెద్దినాయుదు యింటి వెనుక అరెకరాల ఎందుకూ పనికిరాని పోరంబోకు వుంది అందులో పాకేసుకుంటానని పెద్దినాయుడిని అడిగాదు వాడపల్లి మొదట్లో పెద్దినాయుదు ససేమిరా అన్నాదు కానీ పదిరోజులు కాళ్ళావేళ్ళాపడ్డాక ఆ జాగాలో పాకేసుకోనిచ్చాదు ఆ జాగాలో పాకవేసుకుని స్థిరపడ్డ వాడపల్లి వూరికినే కూర్చోలేదు పనికెళ్ళొచ్చాక పెళ్ళాంతో కలసి ఆ జాగాను శుభ్రంచేశాదు. రెక్కలు ముక్కలుచేసుకుని పూలు, పండ్ల మొక్కల్ని వేసి పెంచాదు ఆ గ్రామంవాళ్ళకి పబ్లిక్ పాయికానాలా వుపయోగపడి, పాములకు ఆటపట్టయిన ఆ నేలంతా ఈరోజు బంగారమయిపోయింది. వాడపల్లి పనికి మెచ్చి నాయుదు వాడినిక తన అంతరంగికుడిగా చేసుకొన్నాదు

వాడపల్లి చెప్పింది విని పంతులుగారు కొంచెం భయపడ్డారు. 'సరే వుండు వస్తాన్నా" అంటూ లోపలికి వెళ్ళాదు.

"ఒరేయ్ వాడపల్లీ రాత్రిగంజి యింకా పారబొయ్యలేదు. తాగుతావేంట్రా" అంటూ ఒక యిత్తడి గిన్నెతో బయటకు వచ్చింది అంతమ్మగారు

వాడపల్లికి ఆకలిగా లేదు అక్కడికి వచ్చే ముందే రాత్రి మిగిలిన పులచ్చేపల పులుసుతో పీకలమొయ్యా దట్టించి భోంచేసి వచ్చాదు. గంజిని వద్దనే ధైర్యం వాడికి లేదు. ఏం జరుగునోనన్న భయం. అందులోను, జిగురుగా దగ్గర పడిపోయి వుండే బ్రాహ్మల యిళ్ళలోని గంజంటే వాడికి వెలపరం అయినా చేసేది లేక "కొంచెం నీళ్ళు వుప్పు కలిపి తేండమ్మా!"" అన్నాదు

"కలిపానులే?" అంది అంతమ్మగారు.

వాడపల్లి రోడ్డు వారగా వెళ్ళి చిన్న కొబ్బరి చిప్పను ఏరి తెచ్చుకున్నాదు దాని కంటిన మట్టిని దులిపి తుండుతో శుభ్రం చేసుకున్నాదు.

అంతమ్మగారు చిప్పలో గంజి పోశారు. చిన్న మాగాయ ముక్కను వాడికందించారు. గంజంటే అసహ్యం వేసినా, మాగాయ ముక్కను చూస్తే వాడపల్లికి ప్రాణం లేచొచ్చింది. ఇష్టం లేకపోయినా మాగాయ నంజుతో గంజి తాగేశాదు.

ఈలోగా పంతులుగారు బయటకు వచ్చారు. "నదు" అన్నారు


పంతులు గారి వెనుకే వాడపల్లి చేతులు కట్టుకుని నడవటం అరంభించాదు. అతడి మెదదులో అనేక మయిన ప్రశ్నలు జోరీగల్లా గింగిరీలు కొడుతోన్నాయి. చాలా కాలంగా వాటికి సమాధానాలు తెలుసుకోవాలని అతని ఆరాటం. కానీ సమయం కలిసి రావటంలేదు. ఈసారి ఎలాగయినా ధైర్యం చెయ్యాలని నిశ్చయించుకున్నాదు. ఆ ఆలోచన రాగానే వాడపల్లి యిక తాత్సారం చెయ్యలేదు. "అయ్యగోర్వూ తవరిని ఒకటదుగుతా కోపగించుకోరు గదా??" అడిగాదు.

"అసుంటా! అసుంటా అఘోరించు" విసుక్కున్నాదు పంతులు.

"అయ్యా! మమ్మల్ని తాకితే తవరికే మవుతుంద ండీ?"

పంతులు అతడిని కోపంగా చూశాదు. "ఒరి వెధవా! మేం రౌరవాది నరకాలు పడిపోతాం. మళ్ళీ జన్మలో నీలా పుడతాం" అన్నాదు.

"అదేంటి బావూ అలా గంటారు మొన్న అంబేదగర పండగలో మా కుర్రోళ్ళు అందరి రకతం



# అమెరికా వెళ్ళిపోయిన 'చరఖా'

భారత స్వాతంత్ర్య పోరాటకాలంలో మహాత్మగాంధి బహుళ ప్రచారంలోకి తెచ్చిన రాట్నం (చరఖా) ఇక మీదట అమెరికన్ మార్కెట్లలో కూడా అందుబాటులోకి రానున్నది ఇటీవల అమెరికాలో పర్యటించి వచ్చిన భారత గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి కేంద్రం ఛైర్మన్ శ్రీ కె ఎస్ నాయర్ ఈ విషయం వెల్లడించారు త్రివేంద్రంలో నెలకొని వున్న ఈ లాభాపేక్షరహితమైన సంస్థ సుమారు నాలుగు వేల మందికి స్వయం ఉపాది కల్పిస్తున్నదని శ్రీ నాయర్ చెప్పారు. 'గాంది' చలన చిత్రం విడుదలైన అనంతరం అమెరికన్లలో, ప్రత్యేకించి యువతరంలో మహాత్మగాంది పట్ల మరింత ఆసక్తి ఏర్పడుతున్నదని శ్రీ నాయర్ అన్నారు ఈ చలన చిత్రం వల్ల గాంధీజీ పట్ల అమెరికన్లలో ఏర్పడిన ఆసక్తి కారణంగా 'చరఖా'(రాట్నం)కి అక్కడి మార్కెట్‌లో అవకాశాలు హెచ్చుగా వుంటాయని బావించి దానిని అమెరికన్ మార్కెట్‌లో భారీస్థాయిలో ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్టు శ్రీ నాయర్ వివరించారు

'రోజ్‌వుడ్' నుంచి ఈ రాట్నాన్ని రూపొందించారు గాంధీజీ సందేశాన్ని ఒక నూతన తరానికి అందించడానికి యిది చక్కని మార్గమవుతుంది వాషింగ్టన్‌లోను, అమెరికాలోని ఇతర నగరాలలోను గాంది స్మారక చిహ్నాల నిర్మాణానికి సంబంధించిన ఒక తాజా ప్రణాళికను ప్రస్తావిస్తూ శ్రీ నాయర్ 'చరఖా' ప్రచారానికి యిది సరైన సమయం అని పేర్కొన్నారు మహాత్మగాంధి 120వ జయంతి సందర్భంగా ఈ 'చరఖా' అమెరికా ప్రవేశం ఆయనకు ఘనమైన నివాళి కూడా కాగలదు

ఒకటే. అందరూ ఒకలానే పుట్టారు. అందరికీ రెండు సెవుల మద్దన బుర్రా రెండు కాళ్ళూ, కళ్ళూ, సేతులూ. ."

"నోరు ముయ్యరా ఎదవా!! నోరు ముయ్యి! అసలు మళ్ళీ జన్మలో నువ్వు మనిషిగా కూడ పుట్టవు "

"పోనీలే బాబూ మనిషికన్నా జంతువుగా పుడితేనే బాగు. దానికి అంటు వుండదు అది సరేగాని బాబూ' మరి మా రకతం ఎదవదనుకోండి. మరి మేం పితికిచ్చిన పాలను తమరెలా పుచ్చుకుంటున్నారు 'బాబూ?"

"పాలకు మైలు లేదురా??"

"ఓహో జంతువుల రకతానికి మైలు లేదన్న మాట??"

"అదేంటి?"

"మరి కాదాండి బాబూ!! గొడ్డు రకతం బయటకు వత్తే పాలవుద్ది "

పంతులుగారికి వున్నట్టుండి పలమారింది "నోరు ముయ్యరా!" అన్నాడు సర్దుకొన్నాక

"పోనీ అది సరే మేం కొబ్బరి సెట్టుకు నీరోత్తాం ఆ నీరే కదండి బొండాల్లో దూరుద్ది దాన్ని మీరు పుచ్చుకుంటారు మరి మైలుండదాండి" అన్నాడు వాడపల్లి అమాయకంగా

పంతులు దగ్గర దీనికి సమాధానం లేదు అయినా బింకాన్ని వదల దలచుకోలేదు అందుకే "ఒరేయ్ నువ్వు మమ్మల్ని తాకే వనుకో మేం నరకానికి పోతాం మరి నువ్వో పేడ పురుగయి పోతావు ఆ పాపం మాకు చుట్టుకుంటుంది అందుకే మేం మిమ్మల్ని తాకం తెలిసిందా??" అన్నాడు డాంబికంగా

వాడపల్లికేం బోధ పడక పోయినా బోధపడినట్లు మొహం పెట్టి "సిత్తం" అన్నాడు అలా అన్నాడేగాని అతడి సందేహ నివృత్తి కాలేదు

ఈ విషయం పంతులికి కూడ తెలుసు కానీ పెద్దల నుండీ వచ్చే ఆచారాలను ఎలానో అలా రక్షించుకోవాలనే తపన అతడిని మరి మాట్లాడ నివ్వలేదు

ఈ లోగా నాయుడిగారి యిల్లు రావటంతో వాళ్ళిద్దరూ విడిపోయారు

★ ★ ★ ★ ★ ★

ఏటి గట్టుకు కొంచెం యివతలగా వున్న అమ్మవారి గుడి ఎదుట, ఆర్ టి సి బస్సాగింది అదే ఆ వూరి బస్ స్టాండనవచ్చు బస్స్టాండుకు కొంచెం అవతల మాలపల్లి కొంచెం ముందుకు వెళితే పెద్ద చెరువు. చెరువుకు ఒక వయిపున రాజులు, మరొక వయిపున గొల్లలూ, ఇంకా ముందు వెళితే అగ్రహారం. అగ్రహారం ముందు పది గడపలు కోమట్లవి, మిగిలినవి బ్రాహ్మలవి, అగ్రహారం దాటితే నాయుడుపాలెం తర్వాత మరికొన్ని యిళ్ళు. అక్కడ చాలా కులాల వాళ్ళున్నారు

స్వాతంత్ర మొచ్చి యిన్ని దశాబ్దాలు గడచినా ఆ గ్రామం కుల వ్యవస్తకు మారు పేరు కాని విచిత్రం ఏమిటంటే కుల వ్యవస్త వున్నా ఆ వూళ్ళో కుల కజ్జాలు మాత్రం లేవు కులాల వారీగా కాపురాలు ఏర్పరచుకోవటం వల్లనయితేనేమి, గుత్తాధిపత్యం నాయుళ్ళ చేతిలో వుండటం వల్లనేమి, వారంటే భయం వల్ల నయితేనేమి, ఏది ఏమయినా కొట్లాటలు లేక పోవటం విశేషమే

అది ఆ వూరికి వచ్చే అఖరి బస్సు

అందులోంచి నిదదవోలు పంతులు దిగాడు అంతా చీకటిగా వుంది సన్నగా తుంపర్లు పడుతున్నాయి ఉదయాన్నే నాయుడు తనను పిలిచి ఆయన కూతురు సంబంధం గురించి చెప్పాడు వెంటనే తను పాలెం పోయి పెళ్ళివారితో మాట్లాడి వస్తొన్నాడు.

పెళ్ళి వారు రెండు రోజుల్లో పిల్లను చూడటానికి వస్తామన్నారు.

విషయాన్ని నాయుడికి చెప్పెయ్యాలని ఆత్రపడి పోతోన్నాడు పంతులు. పొద్దున్న ఎప్పుడో తాగిన కాఫీ కడుపులో ఎలుకలు పరుగెడుతున్నాయి. అయినా నాయుడి ప్రాపకం కావలసిన వాళ్ళకు యివేవీ అద్దంరావు సంబంధం కాన్నాళ్ళుగా నలుగుతోన్నా తను కలగ చేసుకుంటే గాని ఒక కొలిక్కి రాలేదు నాయుడు తప్పక సంతోషిస్తాడు. అందుకే హుషారుగా అడుగులు వేస్తూ ముందుకు వెళుతున్నాడు పంతులు

పంచాయితీ ఆఫీసు దగ్గరకు వచ్చాడు పంతులు. అక్కడ వున్న రావి చెట్టు క్రింద నుండి ఒక కుర్రాడి ఏడుపు వినిపించటంతో అటు వెళ్ళాడు పంతులు. చెట్టు క్రింద మూడు ఆకారాలు కనిపించాయి. రెండు ఆకారాలు ఏడుస్తొన్న ఆకారాన్ని సముదాయిస్తొన్నాయి

పంతులు ఆశ్చర్యపోయాడు ఇంత రాత్రివేళ చినుకులు పడుతోన్నప్పుడు ఈ చెట్టు దగ్గర ఎవరబ్బా అనుకుని "ఎవర్రా అది??" అన్నాడు.

ఆ గొంతును గుర్తుపట్టి "దండాలయ్యా" అంది చెట్టు క్రింద వున్న ఒక ఆకారం

"ఎవరది వాడపల్లా?" అన్నాడు పంతులు ఆశ్చర్యంగా


"సిత్తం"

"ఆర్నీ యింత రాత్రి వేళ, వర్షంలో ఏం చేస్తొన్నావురా??"

వాడపల్లి బోరుమన్నాడు

పంతులు ఆశ్చర్య పోయాడు అన్నేళ్ళ తన పరిచయంలో వాడపల్లి అంత భీరువుగా ప్రవర్తించటం పంతులు ఎప్పుడూ చూడలేదు. జరగకూడనిదేదో జరిగిందని గ్రహించాడు. ఒక రకంగా వాడపల్లి అంటే పంతులకి కడుపులో మంట పుట్టుకొని వుంది. ఆ రోజు వుదయం వాడడిగిన ప్రశ్నలకు తడబడి పోయాడు పంతులు. వాడడిగిన ప్రశ్నలు సబబయినవే అయినా తన దగ్గర సరయిన సమాధానం లేక పోవటం వలన పంతులికి వుడుకు మోత్తనం వచ్చింది. పోనీ సమాధాన పడిపోదాం అంటే తన తాతల దగ్గర నుండీ వస్తొన్న ఆచారాన్ని వదల బుద్ధి కాలేదు ఎటూ తేల్చుకోలేని పరిస్థితిలో వాడపల్లి మీద కసి పెంచుకున్నాడాయన. కానీ అతడు యింత బేలగా ప్రవర్తిస్తొంటే పంతులు నీరయి పోయాడు వాడపల్లి కష్టమేదో తెలుసుకుని అతడిని ఓదార్చటం తన కనీస కర్తవ్యం అని భావించాడు పంతులు అందుకే అతడిని అనునయించే ధోరణిలో "అసలు ఏం జరిగిందిరా?" అన్నాడు

అప్పటి వరకు నెమ్మదిగా వీస్తొన్న గాలి వుధృత మయింది



"బాబూ! అయ్యగారు పాకను ఖాళీ చేసెయ్యమన్నారు" అన్నాడు వాడపల్లి.

పంతులు తుళ్ళి పడ్డాడు. అప్పటి వరకు అతడికి. వాడపల్లి మీద వున్న కోపం కాస్తా మటుమాయం అయిపోయింది ఆ స్థానే జాలీ దయా ప్రవేశించాయి.

"అదేంటిరా వున్నట్టుండి అలా ఎందుకయింది?" అన్నాడు అతడి గొంతులో ఆర్ద్రత ప్రవేశించింది

'సిత్తం! ఆరి దయ నా మీద లేకపోయింది"

"అది కాదురా వెధవా! సరిగా చెప్పేడు."

వాడపల్లికి తెలుసు తనను ఎవరూ ఆదుకోలేరని ఆ గ్రామంలో పెద్దినాయుడికి ఎదురు చెప్పే మగాడు లేడనేది నగ్న సత్యం అయినా పాక వదలి బయటకు వచ్చాక మొట్ట మొదటిసారిగా తనను అనునయించి మాట్లాడింది పంతులుగారు మాత్రమే. అందుకే అతనిలో పంతులంటే భక్తి అంకురించింది. తన వాళ్ళందర్నీ కాళ్ళా వేళ్ళా పడి బ్రతిమాలాడు. ఒక్కరూ ఆదుకోలేదు. పంతులు కూడా తనని ఆదుకోలేడని అతడికి తెలుసు. అయినా తనను గురించి తెలుసుకోవాలని ఆత్రపడే మనిషికి తన కష్టాన్ని మనసు విప్పి విన్నవించుకోవాలనే నిశ్చయానికి వచ్చాడు వాడపల్లి.

"సిత్తం? తవరికి తెలందే ముందండి. ఈ వూరుకు వచ్చేటప్పుడు నాకు మొల్లో గోచీ, ఒక పెళ్ళాం తప్ప మరేటీ లేదండి యిప్పుడూ అంతే. ఇప్పటికీ యిప్పటికీ నాకు పెరిగిందల్లా అయిదేళ్ళ మా యూరిగాడే. ఈ వూరు వచ్చింకాడ నుండి ఈ ఎల్టిదాకా నాయుడిగారి పోరంబోకును సాగు చేత్తానే వుండాను. పళ్ళ సెట్లేశాను. నా కర్మకాలి అయి యిరగ గాశాయి"

"అదేంటిరా సీ చెయ్యి మంచిది కాబట్టి అవి విరగ గాచాయి" మధ్యన ఖర్మ అంటా వేంటి?"

"కరమ కాకపోతే మరేటి బాబూ! మన సెట్లకి కాసినట్టు ఈ పొలిమేరల ఎవరి సెట్లకూ కాపు కాయలేదంట. అందుకు ముచ్చటపడి కలికటేరు దొర ఆ జాగాని మాదలో మరేదో క్రింద పకట ంసారట. ఏదో బహుమతి కూడా యిత్తారట!"

"మరయితే యింకేరా?"

"అదే నా కొంప ముంసిందండి!! నేను గాని ఆ పాకలుంటే నా పేరు పేపర్లో పడిపోద్దంట అందుకని నన్ను అడ నుండి తగిలేశారు. అయ్యగోరు పాకలో మంచం వేసుకుని తొంగున్నారండి."

పంతులుకి తెలియకుండానే పిడికిళ్ళు బిగుసుకున్నాయి నాయుడంటే అదో రకమయిన యిది బయలు దేరింది "ఒరేయ్ వెంగళాయి! మరి అతడు నిన్ను పొమ్మంటే పోవటమేనా, యింత కాలం వెట్టి చాకిరీ చేశావు కదరా?" అన్నాడు.

వాడపల్లి గొల్లుమన్నాడు "అడిగాను బాబూ! అరు అయేయే బాంకు కాగితాలు సూపెట్టారండి. దానిమీద పదేలు సిల్లర అప్పయిందటండి. అది అరు తీరుస్తానన్నారు ఎదురు తిరిగితే అది కూడా నేనే తీర్చాలంటండి. బక్కోళ్ళు నావల్ల సెప్పండి. అందుకే ఎదురు సెప్పకుండా వచ్చేశాను" అన్నాడు

"అదేంటిరా నువ్వు పదివేలు అప్పు చేశావా??"

"అదే బాబూ రెండేళ్ళ క్రితం ఆ జాగాను నాకు వతనకిచ్చి బాంకులో నా పేర యిరవయి ఏలు తీశారండి. యిది దాని బాపతండి"

పంతులు చాలా బాధపడ్డాడు. "మరి వున్నట్టుండి ఖాళీ చేసి ఎక్కడకు పోతావురా" అన్నాడు.

వాడపల్లి గొంతు పట్టేసింది. ఏం మాట్లాడలేక పోయాడు.

పంతులు అతడి పరిస్థితిని గ్రహించాడు "అయితే ఒక పని చెయ్యరా?" అన్నాడు.

"సిత్తం!!" అన్నాడు వాడపల్లి భక్తిగా.

"లంకను ఆనుకుని నాకు మూడెకరాలుంది. బ్రాహ్మల వ్యవసాయం. నీకు తెలియందేముంది చెప్పు. రాను రానూ అది బంజరయి పోతోంది. ఈ మధ్యనే దాని మధ్య చిన్న దిబ్బేయించి, పాకేశాను. రెండు జతల ఎడ్లను కొందామనుకుని ఆగిపోయాను ఇప్పుడా పాకపోయింది నీకు అభ్యంతరం లేక పోతే అందులో వుండు. వానలకు


నూతనయవ్వనంపొందండి! సంతానవంతులుకండి
చర్మవ్యాధులు నుండి విముక్తులుకండి!



వ్యసన ప్రయోగము వలన కలిగిన నరముల బలహీనత, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి దాంపత్య సుఖం లేక పోవుట సంతానము లేకపోవుట, ఉబ్బసం సొరియాసిస్ పొడలు, ఎరద, తెలుపు (బొల్లి), నలుపు ఎరుపు మచ్చలు, రసిపుండ్లు, పక్షిసంబంధమైనవ్యాధులు, ఫ్సులా, మూలశంకలు, స్త్రీలకుసుమ వ్యాధులు బ్లడ్‌ప్రషర్, పక్షవాతము, మేహపొడలు, సమస్త దీర్ఘ వ్యాధులకు, చర్మవ్యాధులకు ఆయుర్వేద చికిత్స, పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు

ప్రతినెల క్యాంపులు –

ప్రతినెల క్యాంపులు:

రాజమండ్రి 1,16 తేదీలలో "అశోకాలాడ్జి", కోటగుమ్మంవద్ద,
కాకినాడ 2,17 తేదీలలో "వీనస్ AC లాడ్జి", కల్పనాటాకీస్ఎదుట
భీమవరం 3,18 తేదీలలో "షణ్ముఖలాడ్జి"
ఒంగోలు 9 వ తేదీ "హోటల్ పూర్ణిమ" AC, బస్టాండ్ దగ్గర
ఖమ్మం 25 వ తేదీ "హోటల్ కిన్నెర" AC, బస్టాండ్ దగ్గర

Note ప్రతికేంద్రంలో ఉ॥ 10-00 గం॥ నుండి రాత్రి 10-00 గం॥ వరకు పైతేదీలు మినహా మిగిలిన దినములలో డాక్టరుగారు గుడివాడలోని క్లినిక్‌లో వుంటారు

SHAH.

డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేదభిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ-521301 ✱ ఫోన్స్: 2522 & 2540.


## రచయితలకి సూచనలు

ఆంధ్ర సచిత్రవారపత్రికకి పరిశీలనార్థం తమ రచనలని పంపే వారు ఈ కింది సూచనలని గమనించ కోరుతున్నాము

రచనలు కాగితానికి ఒక వైపే సిరాతో లేదా బాల్ పెన్‌తో రాయాలి కాగితానికి రెండు వైపులా రాసి ఉన్న రచనలని పరిశీలించటం జరగదు

పరిశీలనకి పంపే రచనలు కథలైతే 10 అరఠావు పేజీలకి మించకుండా ఉంటే మంచిది వ్యాసాలు 3 అరఠావు పేజీలు మించరాదు వ్యాసాలు పంపేవారు వాటికి సంబంధించిన బొమ్మలు లేదా ఫొటోలు జతపరిచి పంపటం అవసరం

రచనలు స్వంత రచనలై ఉండాలి అనువాదాలు, అనుసరణలు, కాపీ రచనలు పంపరాదు ఆ మేరకి రచయిత(త్రి) హామీ పత్రం రాసి సంతకం చేసి రచనతో పాటే పంపాలి

రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే రాసి ఉండాలి వ్రాత ప్రతి మీద రచయిత(త్రి) పూర్తి చిరునామా స్పష్టంగా పిన్‌కోడ్‌తో సహా రాయాలి

కథల పరిశీలనకి 1–2 నెలలు, నవలల పరిశీలనకి కనీసం 6 నెలలు పట్టవచ్చును పరిశీలన అయిన తర్వాత ఏ విషయం ఆయా రచయిత(త్రు)లకి తెలియచేయటం జరుగుతుంది ప్రచురణకి స్వీకరించని రచనలని తిప్పి పంపకోరేవారు తమ రచనతో పాటే స్వంత చిరునామా కల, తగినన్ని తపాలా బిళ్ళలు అతికించిన కవరు జత పరచి పంపాలి లేకపోతే వాటిని విప్పి పంపటం సాధ్యం కాదు రచనలు తిప్పి పంపే విషయంలో తగిన జాగ్రత్త తీసుకోటం జరుగుతుంది కానీ పోస్టులో పోయే వాటి విషయంలో మేము బాధ్యతని స్వీకరించలేము వాటిపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకీ అవకాశం లేదు

రచనలు పంపిన వారు తమ చిరునామా మారిన సందర్భంలో వెంటనే ఆ విషయాన్ని మా కార్యాలయానికి తెలియ చేస్తూ ఒక కార్డు రాయటం అవసరం

ఉత్తరాలు, తదితర పాఠకుల శీర్షికలకి రాసే వారు కూడా తమ పేరు, పూర్తి చిరునామా ఇవ్వాలి రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే ఉండాలి లేకపోతే వాటిని పరిశీలించటం జరగదు

పరిశీలనకి పంపే రచనలని సంపాదకుడు, ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ – 520003" అనే చిరునామాకి పంపాలి కవరు పైభాగంలో శీర్షికపేరు రాయటం మంచిది – సంపాదకుడు

కాయదనుకో?? అయినా చెట్టు క్రిందకంటే నయం. నాలుగు రోజులు పోయాక ఎవర్నయినా ఆ ఛుగుతాను బాగు చేసుకొందువు" అన్నాడు పంతులు.

వాడపల్లి సంతోషం పట్టలేక పోయాడు దూరంగా నేల మీద పడుకుని పంతులుకు సాష్టాంగ నమస్కారం చేశాడు. తన కృతజ్ఞతను తెలుపుకున్నాడు

"పిచ్చి వెధవా! లే!! వేగిరం వెళ్ళు" మళ్ళీ వాన ముంచుక వస్తుంది" అన్నాడు పంతులు

వాడపల్లి లేచాడు ఒంటి కంటిన మట్టిని దులుపుకుంటూ "అయ్యా మరి మా అయ్యగారికి మీ మీద కోపం వస్తుందేమోనండి" అన్నాడు

"ఏం పర్వాలేదులే!! నేను చెప్పుకుంటాను" అన్నాడు పంతులు

వాడపల్లి ఆయనకు మరో మారు కృతజ్ఞతలు తెలుపుకుని లంకవయిపు బయలుదేరాడు.

నాయుడి యింటికి వెళ్ళే ప్రయత్నాన్ని మానుకుని తనింటి వయిపు అడుగులు వేశాడు పంతులు

నాయుడుగారి అమ్మాయి పెళ్ళయి రెండు నెలలయింది పెళ్ళి, తర్వాతి తతంగాలూ అన్నీ నిడదవోలు పంతులు చేతి మీదుగానే జరిగిపోయాయి దాంతో పంతులకి ఆ వూళ్ళో గౌరవం మరీ పెరిగి పోయింది అగ్రహారం, అగ్రహారం అతడి అదృష్టానికి అసూయ పడింది

నిడదవోలు పంతుల యితే చాలా సంబర పడిపోయాడు

ఈ మధ్య ఈ మధ్యనే పురాణ పఠనం కూడా మొదలు పెట్టాడు

"ఏమండీ భోజనం పెట్టాను వస్తారా?" వంటింట్లోంచి పిలిచింది అంతమ్మగారు

"వచ్చే!!" అంటూ చేతిలో వున్న పంచాంగాన్ని పడేసి లేచి నిలబడ్డాడు పంతులు.

అంతలో నాయుడుగారి పనోడు ప్రత్యక్షమయ్యాడు

లోపలకు వెళ్ళబోయిన పంతులు అతడిని చూసి ఆగాడు "ఏరా?" అన్నాడు


"అయ్యగారు మిమ్మల్ని ఎంబటే రమ్మన్నారండి!!" అన్నాడు

"పద" అంటూ చెప్పుల్లో కాళ్ళు దూర్చాడు పంతులు

"అయ్యో!! అన్నం వడ్డించేశానండీ" అంటోంది అంతమ్మగారు

"ఇప్పుడే వచ్చేస్తా!!" అంటూ బయటకు వెళ్ళాడు పంతులు.

వాళ్ళు వెళ్ళేటప్పటికి అప్పుడే భోంచేసినట్టున్నాడు అరుగుమీద కూర్చుని చుట్ట చుట్టుకుంటోన్నాడు తన యింటి వయిపు వస్తోన్న నిడదవోలు పంతుల్ని చూసి, "నమస్కారం పంతులుగారూ?? రండి!!" అన్నాడు




పంతులు అరుగు మీదున్న చాపమీద కూర్చున్నాడు "సెలవియ్యండి!!" అన్నాడు

"ఏం లేదండీ మా అల్లుడితో పాటే శాస్త్రి అని ఓ కుర్రాడు చదువుకున్నాడట వాళ్ళది పండిత కుటుంబం కానీ పూట గడవటమే కష్టంగా వుంది" అని చుట్ట వెలిగించుకోవటంలో మునిగిపోయాడు

పంతులు ఓపిగ్గా కూచున్నాడు నాయుడు తనకు యిదంతా ఎందుకు చెపుతున్నాడో అతడికి బోధపడలేదు

"ఆ కుటుంబాన్ని ఎలాగయినా ఆదుకోవాలని మావాడి తపన "

"చిత్తం!! తమరు తలుచుకుంటే అదెంత భాగ్యం "

నాయుడు అలవోకగా మీసం మెలివేశాడు "అందుకే నేనొక నిర్ణయానికి వచ్చేను" అన్నాడు

"చిత్తం! సెలవియ్యండి"

"ఆ కుటుంబానికి మా యిళ్ళ పౌరోహిత్యాన్ని అప్ప చెబుదామనుకుంటోన్నాను" అన్నాడు నాయుడు తాపీగా!"

పంతులికి దాదాపుగా కళ్ళు తిరిగాయి తన చిన్నతనం నుండి నాయుళ్ళ పౌరోహిత్యం తనే చేస్తోన్నాడు ఇప్పుడు అర్ధాంతరంగా పౌరోహిత్యం పోతే తన గతేంకాను పోనీ బయట ఎక్కడయినా బ్రతికేద్దామా! అంటే తనేం వుద్దండుడు కాడు అలాగని నాయుడిని ఎదిరించే ధైర్యం తనకు లేదు నాయుడు ఒక నిశ్చయానికి వచ్చేస్తే యికదానికి తిరుగుండదు ఇక ఆ విషయం అతనితో వాదించి సుఖంలేదు అందుకే "చిత్తం! తమకి తోచింది చెయ్యండి" అన్నాడు.

"సరే సంతోషం మీరు నాలుగు రోజుల్లో యిల్లు ఖాళీ చెయ్యండి" అన్నాడు నాయుడు

ఈ సారి పంతులు నెత్తిన బాంబు పడ్డట్టయింది. రెండు నిముషాల వరకూ నోట మాట రాలేదు ఆ యింటిని తన సొంత యింటిలా భావించి, తను మరో యింటి ప్రయత్నం చెయ్యలేదు లేకపోయినట్టయితే అగ్రహారంలో తనో యిల్లు కట్టుకోలేక పోయేవాడు కాదు ఇప్పుడు చూస్తే నాయుడు నాలుగు రోజుల్లో ఖాళీ చెయ్యమంటున్నాడు అలా అయితే యిప్పుడు తన సంసారం రోడ్డెక్కాల్సిందే యిప్పుడెలా ,

ఎంత సేపటి నుండీ పంతులి నోటి నుండి మాట రాక పోయేటప్పటికి "ఏంటండీ పంతులు గారూ?? ఏం మాట్లాడరు " అన్నాడు నాయుడు

"అయ్యా! అది తమ తండ్రిగారు దాన్ని నాకు దానంగా యిచ్చారు ఇప్పుడు మీరు దాన్ని తిరిగి తీసుకోవటం భావ్యమా చెప్పండి అందులోనూ నేను దానిమీద యింత వరకు చాలా పెట్టుబడి పెట్టాను " అన్నాడు పంతులు భయ పడుతోనే

నాయుడు చుట్ట కొరికి తుపుక్కున వుమ్మాడు "చూడు పంతులూ! నేనా యిల్లు నా సొంతానికి తీసుకోవటంలేదు ఒక బీద కుటుంబాన్ని ఆదుకోవటానికి ఇక నువ్వు దానిమీద పెట్టిన పెట్టుబడి అంటావా?? యింత కాలం నువ్వు ఆ యింట్లో వున్న దానికి సరిపోయింది ఇంకేం మాట్లాడక అవతల నాకు పనుంది" అంటూ లేచి నిలబడ్డాడు నాయుడు

అతని స్వరంలోని తీవ్రతను గుర్తించాడు పంతులు చేసేది లేక అతడి దగ్గర శలవు పుచ్చుకుని అగ్రహారానికి బయలుదేరాడు. ఇంటికి వెళ్ళకుండా అగ్రహారం అంతా కలియ తిరిగాడు తలదాచుకోవటానికి తనకు చిన్న పంచను యిమ్మని అందరి కాళ్ళా వేళ్ళా పడ్డాడు

అందరూ మొండి చెయ్యి చూపించారు బాగా కావలసిన వాళ్ళు కూడా "నీకు తెలియందేముంది చెప్పు ఇల్లు మాకే చాలటంలేదు సర్దుకోవటం కష్టం" అనేశారు

చేసేది లేక వుసూరుమంటూ యింటికి తిరిగి వచ్చాడు

ఇంటి అరుగు మీద పెళ్ళికెదిగిన పిల్ల పార్వతి పయిటల కెదిగిన పద్మని కూర్చుని వున్నారు

లోపలకయినా వెళ్ళకుండా బయట కుర్చీ మీద కూలబడ్డాడు.


నెమ్మదిగా జరిగిన విషయాన్ని భార్య చెవున వేశాడు ఆమె గొల్లుమంది.

# న్యాయపీఠం

బి.బి.రావు. ఎమ్.ఏ.ఎల్ఎల్.బి.

విశాఖపట్నం ఆఫీషియల్ కాలనీలో సూర్యకాంతం వుంటున్నది ఆమెకు 1965 సంవత్సరం నుండి బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎకౌంట్ వున్నది ఆమె ఎకౌంట్ నెంబరు 2006 ఆమె చెక్ బుక్ ద్వారా బ్యాంక్ నుండి డబ్బు తీసుకుంటున్నది శంకరరావు ఆ బ్యాంక్‌లో గుమస్తాగా పని చేస్తున్నాడు సూర్యకాంతమునకు శంకరరావు బ్యాంక్ పనులలో సహాయం చేస్తున్నాడు సూర్యకాంతం బ్యాంక్‌లో డబ్బు తీసుకొనడానికి ఆమె కుమార్తె చెక్కు రాస్తుంది సూర్యకాంతం చెక్కు మీద సంతకం పెడుతుంది 1970 సంవత్సరం నవంబర్ 23వ తేదీన సూర్యకాంతం యొక్క పాస్ బుక్‌లో ఎంట్రీలు వెయ్యాలని చెప్పి ఆమె నుండి శంకరరావు పాస్ బుక్ తీసుకున్నాడు ఆ పాస్ బుక్ శంకరరావు తిరిగి సూర్యకాంతంకు ఇవ్వలేదు సూర్యకాంతం ఎన్నిసార్లు పాస్ బుక్ అడిగినా ఇంకా ఎంట్రీలు వెయ్యలేదని శంకరరావు పాస్ బుక్ తిరిగి ఇవ్వలేదు 1970 సంవత్సరం డిసెంబర్ 9వ తేదీన శంకరరావు ఒక వ్యక్తి చేత విత్‌డ్రాయల్ ఫారమ్ పూర్తి చెయ్యించి సూర్యకాంతం ఎకౌంట్ నుంచి 6000 రూపాయలు బ్యాంక్ నుంచి తీసుకున్నాడు 1971 సంవత్సరం మార్చి 12వ తేదీన సూర్యకాంతం బ్యాంక్ వారిని పాస్ బుక్ అడిగింది ఆ

## బ్యాంక్‌లో దాచిన డబ్బు దోచిన గుమస్తా




దినం శంకరరావు బ్యాంక్‌నకు రాలేదు ఆమె ఎకౌంట్‌లో తక్కువ డబ్బు వున్నట్లు చెప్పారు 6000 రూపాయలు ఇంకా మరి రెండు విత్‌డ్రాయలు తను తీసుకోలేదని చెప్పింది మేనేజర్, బ్యాంక్ స్టాఫ్ శంకరరావు ఇంటికి వెళ్ళి అడిగారు శంకరరావు నేరము చేసినట్లు అంగీకరించి మేనేజర్‌కు వ్రాసి ఇచ్చాడు విత్‌డ్రాయల్ ఫారమ్‌ల మీద సంతకాలు సూర్యకాంతం సంతకాలు కావని శంకరరావు పెట్టిన సంతకాలు అని నిపుణుడు సాక్ష్యం ఇచ్చాడు భారతీయ శిక్షాస్మృతిలోని 467 సెక్షన్, మరియు 109, 471, 408, 420 సెక్షన్ల క్రింద శంకరరావు నేరము చేసినట్లు పోలీసు వారు కేసు పెట్టారు కోర్టువారు సెక్షన్ 420 క్రింద నేరము చేసినందుకు 9 నెలలు కారాగార శిక్ష, 467, 109 సెక్షన్ల క్రింద నేరము చేసినందుకు 9 నెలలు, 471 సెక్షన్ క్రింద నేరము చేసినందుకు 9 నెలలు కారాగార శిక్షను శంకరరావుకు విధించారు. శంకరరావు అప్పీలు చేసుకున్నాడు జిల్లా జడ్జి 420 సెక్షన్ క్రింద శంకరరావు నిర్దోషి అన్నారు. కాని 427, 109, 471 సెక్షన్ల క్రింద శిక్షలలో మార్పు చెయ్యలేదు ప్రభుత్వం అప్పీలు చెయ్యలేదు. కాని శంకరరావు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు రివిజన్ పిటిషన్ పెట్టుకున్నాడు హైకోర్టు వారు శంకరరావు నిర్దోషి అని 1977లో తీర్పు చెప్పారు ఈ తీర్పు మీద బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు సుప్రీమ్ కోర్టుకు అప్పీలు పెట్టుకున్నారు. విత్‌డ్రాయల్ ఫారమ్ వెనుక పెట్టిన సంతకాలు తన సంతకాలు అని శంకరరావు అంగీకరించినట్లు క్రింది కోర్టులు తీర్పులు ఇచ్చినవి. శంకరరావు బ్యాంక్‌లో సూర్యకాంతంనకు డబ్బు తీసుకొనడానికి సహాయం చేస్తూ వచ్చాడు. కనుక విత్‌డ్రాయల్ ఫారమ్ మీద సూర్యకాంతం యొక్క సంతకం శంకరరావు ఫోర్జరీ చేశాడు. విత్‌డ్రాయల్ ఫారమ్ బ్యాంక్‌లో ఇచ్చి శంకరరావు డబ్బులు తీసుకొని దుర్వినియోగం చేశాడు. కనుక శంకరరావు సెక్షన్ 471 క్రింద నేరము చేశాడు. 467, 109 సెక్షన్ల క్రింద కూడా శంకరరావు నేరము చేశాడు కనుక శంకరరావు నిర్దోషి అని హైకోర్టు వారు ఇచ్చిన తీర్పును సుప్రీమ్ కోర్టువారు కొట్టి వేశారు. శంకరరావునకు భారత శిక్షాస్మృతిలోని 467, 109 సెక్షన్ల క్రింద మరియు 471 సెక్షన్ క్రింద 9 నెలలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ సుప్రీమ్ కోర్టువారు 1987లో తీర్పు చెప్పారు. ●

## అంతరాలు

సాయంత్రం అవుతోందనగా వాడపల్లి వచ్చాడు. విషయం తెలుసుకుని విలవిల్లాడి పోయాడు.

"అంతా బ్రహ్మరాతరా దాన్ని మార్చటం మన తరం కాదు." అన్నాడు పంతులు.

"మీరు భూలోక బమ్మలు కదా బాబూ మీకు కూడా కష్టాలేనా?" అన్నాడు వాడపల్లి.

చెళ్ళున చెర్నాకోలా తగిలినట్లనిపించింది పంతులికి నిర్వేదంగా నవ్వాడు.

"అయ్యా తవరేవనుకోనంటే.... "

"పర్వాలేదు చెప్పు."

"అయ్యా నేనుండే పాక చాలా బావుందండి. మా యింటిదీ నేను కలిసి దాన్ని మా యిదిగా తయారు చేశాం ఈ ఏల మేం స్నానాలు చేసి యిల్లంతటిని పాలతో కడిగేత్తాం. తవరు అడకొచ్చెయ్యండి" అన్నాడు వాడపల్లి

వాడపల్లిని పంతులు ఆప్యాయంగా చూశాడు "మరి నువెక్కడుంటావు?' అన్నాడు.

"నాదేముంది బాబూ" మట్టి పిసుక్కుని బతికే ఎదవని. రెండు రోజుల్లో మీలాటోరి కాళ్ళు పట్టుకుని చిన్న పాకేసుకుంటాను " అన్నాడు

పంతులు చటుక్కున లేచి నిలబడ్డాడు అమాంతం వాడపల్లిని వాటేసుకున్నాడు

వాడపల్లి ఖంగారు పడిపోయాడు. "ఇదేంటి బాబూ!!" అన్నాడు బెదిరిపోతూ

"అదంతేరా నేను ఆలస్యంగా కళ్ళు తెరిచాను ప్రపంచంలో వున్నవి రెండే కులాల్రా ఒకటి వున్నవాడూ, రెండు లేనివాడూ మనిద్దరిదీ ఒకటే కులం!! నడు మనం యిద్దరం పాకలోనే వుందాం. ఆ భూమిని పండించుకుని కలో గంజో కలిసే తాగుదాం" అన్నాడు పంతులు.

వాడపల్లి కళ్ళలో నీళ్ళుతిరిగాయి. పంతులు వంక ఆప్యాయంగా చూశాడు "పంతులుగోరూ పరిత్తితులు మారాయని మీరు మరీ బెదురు గొడ్డయి పోకండి బాబూ మీరు అగ్గరారపోళ్ళు, నాతో కలసి వుంటే మీ పరువేంకాను మిమ్మల్ని ఎలేశారనుకోండి మీ బతుకేం కానండి అయినా మీరు నాతో కలిసి వుండటం వలన ఈ కులాలు పోవండి మీరు మారారు నాకు అదే చాలండి మీరు నా తాయికి జారిపోనవసరం లేదు నన్ను పైకి రానీయండి. అసుంటీ! అసుంటీ! అంటూ మమ్మల్ని సిన్న సూపు సూ దకుండా వుంటే అదే సాలు రెండు రోజుల్లో పాక ఖాళీ చేసేత్తాను వచ్చెయ్యండి మగసాయం గురించి బాధ పడకండి. ఈ వాడపల్లి రకతం చిమ్మయినా సరే మీ భూమిని బంగారం సేత్తాడు ఎలాగనయ్యా" అంటూ పంతులు చెప్పే సమాదానం గురించి చూడకుండా వెళ్ళిపోయాడు వాడపల్లి.

అలా వెళ్ళిపోతున్న వాడపల్లికి రెండు చేతులూ జోడించి నమస్కారం పెట్టాడు పంతులుగారు. ●